నేటి దినపత్రిక
18వ సంవత్సరం
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,14 అక్టోబర్ 2024
8 పేజీలు

# నేడు మద్యం షాపుల వేలంకు భారీ బందోబస్తు

**- ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్**
**- ఏలూరు జిల్లాలో 144 షాపులకు 5,499 దరఖాస్తులు**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లాలో ఈనెల 14వ తేదీ సోమవారం జరిగే మద్యం షాపుల లాటరీ కార్యక్రమాన్ని స్థానిక చలసాని గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఎక్సైజ్ శాఖ పోలీస్ అధికారులు. బందోబస్తు నిర్వహించే ప్రాంతాన్ని ఏలూరు జిల్లాఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి కలిసి చలసాని గార్డెన్ లో ఏర్పాటు చేసిన బందోబస్తు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏలూరు జిల్లాలో 144షాపులకు5,499 దరఖాస్తులు వచ్చాయి.ఈ సందర్భంగా ఏలూరు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చలసాని గార్డెన్ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ దారిమళ్లింపు కార్యక్రమాలు

- తరువాయి 2లో..

## ఎమ్మెల్సీ ఓటర్ల నమోదులో

# భాగస్వాములు కావాలి



**- కూటమి నాయకులకు మంత్రి డాక్టర్ నిమ్మల హితవు**

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** స్థానిక క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ కళ్యాణమండపంలో పాలకొల్లు నియోజకవర్గం గ్రాడ్యుయేట్ ఎన్నికల ఓటు నమోదు అవగాహన సదస్సుకు శాసన మండలి అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు, ఏపిఐఐసి చైర్మన్ మంతెన రామరాజు,మంత్రి రామానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదులో కూటమి నాయకులు భాగస్వాములు అయ్యి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.శాసన మండలిలో మన ప్రాంత సమస్యలపైగళంవినిపించేందుకు గెలిపించి పంపించవలసిన బాధ్యత కూటమి నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలని కోరారు. నమోదు సమయం తక్కువ ఉన్నందున పట్టభద్రుల ఓట్ల నమోదు వేగవంతం చేయాలని కోరారు. ప్రతి ఇంటిని, ప్రతి బూత్‌లు వారీగా తిరిగి పట్టభద్రులను గుర్తించి ఆఫ్ లైన్లో గాని ఆన్లైన్లో గాని ఓటు నమోదు చేయించాలన్నారు. ఓటు నమోదు ప్రక్రియ విజయ వంతంగా చేసుకోగలిగితే గెలుపు అంత సులువుగా ఉంటుందన్నారు. రాష్ట్రం 14 లక్షల కోట్లు అప్పులు ఉన్నను అసలువడ్డీ కడుతూ సంక్షేమఅభివృద్ధికి ఏలోటు లేకుండా చూస్తున్న సమర్ధుడైన మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఆయనకు తోడుగా జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్ళుతున్నామన్నారు. 14 వ తేదీ నుండి గ్రామాలలో పండుగ కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్నామని అన్నారు. శాసన మండలి అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు మాట్లాడుతూ గ్రాడ్యుయేటు ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియ 30 నియోజకవర్గాలకు సంబంధించింది అని ఎన్డీఏ నాయకులు కలసి కట్టుగా తిరిగితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు అంగర రామ్మోహన్, నాయకులు జీవి,పెచ్చేట్టిబాబు,బోణంనాని,మామిడిశెట్టి పెద్దిరాజు, జక్కంపూడి కుమార్,కోడి విజయ భాస్కర్, పెనుమత్స రామభద్రిరాజు ,గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు,ధానాని సూర్యప్రకాష్ రావు, సరేళ్ల రజనీ కుమార్, బొప్పన కిషోర్,పీతల శ్రీనివాసు,టిడిపి, బిజెపి,జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# నేడు జరిగే మద్యం షాపుల వేలంకు పటిష్ట ఏర్పాట్లు

**- ప.గో.జిల్లాలో 175 షాపులకు 5,628 దరఖాస్తులు**

**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లాలో అక్టోబర్ 14 జరగబోయే మద్యం షాపుల లాటరీ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.నూతన మద్యం పాలసీ 2024-2026 కు జిల్లాలో భీమవరం స్టేషన్ పరిధిలోని 40 దుఖాణాలకు 1,287 దరఖాస్తులు, తణుకు స్టేషన్ పరిధిలోని 33 దుఖాణాలకు 877 దరఖాస్తులు, తాడేపల్లిగూడెం స్టేషన్ పరిధిలోని 36 దుఖాణాలకు 1,224 దరఖాస్తులు, పాలకొల్లు స్టేషన్ పరిధిలోని 19 దుఖాణాలకు 873 దరఖాస్తులు, నరసాపురం స్టేషన్ పరిధిలోని 24 దుఖాణాలకు 958 దరఖాస్తులు, ఆకివీడు స్టేషన్ పరిధిలోని 23 దుకాణాలకు 408 దరఖాస్తులు చొప్పున జిల్లాలోని మొత్తం 175 షాపులకు 5,628 దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని తెలిపారు. రేపు అక్టోబర్ 14వ తేదీ ఉదయం 8 గంటలకు

- తరువాయి 2లో..

## 547 గ్రామల్లో

# పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు



**- నేటి నుంచి 20 వరకూ షెడ్యూలు ఖరారు**
**- జిల్లా వ్యాప్తంగా 1,917 పనులు కోసం రూ.121.57 కోట్లు**

**ఏలూరు,మేజర్‌న్యూస్:**రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ పంచాయతీల వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని 547 గ్రామ పంచాయతీ లలో 1,917 పనులను రూ.121.57 కోట్ల అంచనాతో ఉపాధి హామి పథకం పనులను చేపట్టడం జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు .అక్టోబరు14నుంచి 20వ తేదీ వరకు 7 నియోజక వర్గాలలో స్థానిక శాసన సభ్యులు ఆధ్వర్యంలో వారోత్సవాలు కోసం రూట్‌మ్యాప్ సిద్ధం చేసుకున్నట్లు ఆమె తెలియ చేశారు.

వారోత్సవాలలో నియోజక వర్గాలు వారీగా ఆయా ప్రజాప్రతినిధులు సమక్షంలో శంఖు స్థాపన ద్వారా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# పశువుల డాక్టర్‌ను నియమించండి

**- అధికారులకు మంత్రి పార్ధసారధి ఆదేశం**



**నూజివీడు,మేజర్‌న్యూస్:** పాడి పశువుల ఆరోగ్య పరిరక్షణకు నూజివీడు పశువుల ఆసుపత్రిలో డాక్టర్ ను నియమించాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి పశుసంవర్ధకశాఖజాయింట్‌డైరెక్టర్‌ను ఆదేశించారు. నూజివీడు మండలం పల్లెర్లమూడిలో ఆదివారం సాయంత్రం పలుకార్యక్రమాలలోమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ మండలంలో పశు సంపద ఎక్కువగా ఉందని, పశువులకు లంఫే స్కిన్ ఎలర్జీవచ్చిఆవులు చనిపోతున్నా యని మేకలు, గొర్రెలు,ఆవులకు, ఒకేరకమైన మోతాదులో ఇంజక్షన్ ఇస్తున్నారని దాన్ని మార్చి పశువులకు కావలిసిన నాణ్యమైన మందులు ఇచ్చి మెరుగైనవైద్యం అందించాలని, తమ మండలంలో పశువుల ఆసుపత్రిలోడాక్టర్ లేకపోవడంతో ఎంతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తమ సమస్యను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యపై మంత్రి పార్ధసారధి వెంటనేస్పందిస్తూనూజివీడు మండలంలో పశువుల ఆసుపత్రిలో డాక్టర్‌ను నియమించాలని పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్‌ను సెల్ఫోన్ ద్వారా మంత్రిఆదేశించారు. రైతుభరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్, సచివాలయాలు,సగములో నిలిచిపోయాయనివెంటనేపూర్తిచేయాలని గ్రామస్తులు కోరగా, తక్షణమే పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కొల్లి పద్మ తమ

- తరువాయి 2లో..

# పేద ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు డీఎస్సీకి ఉచిత శిక్షణ

**– జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.శోభారాణి**



**భీమవరం,మేజర్ న్యూస్:** జిల్లాలో ప్రతిభావంతులైన పేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఉచిత డీఎస్సీ శిక్షణను ఇచ్చేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.శోభారాణి తెలిపారు. ప్రతిభావం తులైన పేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు డీఎస్సీ నందు ఉత్తమ ఫలితాలు పొందేందుకు ప్రభుత్వం ఉచితంగా శిక్షణను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. రెసిడెన్షియల్ ప్రాతిపదికన శిక్షణ ఇవ్వనునట్లు తెలిపారు. టెట్ ఉత్తీర్ణులై ఉంటే వారికి స్క్రీనింగ్ టెస్టు నిర్వహించి ఆ టెస్టులో 85 శాతం, టెట్ నందు పొందిన మార్కుల్లో 15 శాతం వెయిటేజీ ఇచ్చి, వార్షిక ఆదాయం రూ.2.50 లక్షల లోపు ఉన్న వారిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. స్థానిక సచివాలయంలో 6 ప్రామాణిక అంశాలను పరిగణనలోకి తీసుకొని ఎంపిక ఉంటుందన్నారు.

శిక్షణ ఇచ్చేందుకు ఎంప్యానెల్మెంటు కోసం దరఖాస్తు చేసుకున్న శిక్షణా సంస్థలు ఈనెల 14లోగా గుంటూరు జిల్లా తాడేపల్లిలోని సాంఘిక సంక్షేమశాఖ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించే సమావేశానికి హాజరు కావాలని ఆమె సూచించారు.

ఆసక్తి గల ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు jnanabhumi.ap.gov.in " వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని, ఈనెల అక్టోబర్ 21 చివరి తేదీకి నిర్ణయించడం జరిగింది అన్నారు. కోచింగ్ ఎంపిక కోసం ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్టు అక్టోబర్ 27న నిర్వహించడం జరుగుతుందనీ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారు కె. శోభరాణి తెలిపారు.

## నేడు మద్యం షాపుల వేలంకు భారీ బందోబస్తు

మొదటిపేజి తరువాయి

నిర్వహించినట్లు వివరించారు.పార్కింగ్ ప్లేస్‌లను వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడకక్కడ పోలీస్ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇద్దరు డీఎస్పీలు,ఐదుగురు సిఐ లు, 16 మంది ఎస్ఐలు, ఏఎస్ఐ స్థాయి నుండి హోం గార్డు స్థాయి వరకు 88 మంది స్పెషల్ పార్టీ సిబ్బంది పదిమంది మొత్తం 119 మంది సిబ్బందిని వినియోగిస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ఉదయం 6 గంటల నుండి ప్రోగ్రాం ముగిసే అంతవరకు కూడా ట్రాఫిక్ దారి మళ్లిస్తూ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు దానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శివ ప్రతాప్ కిషోర్ కోరారు.

## నేడు జరిగే మద్యం షాపుల వేలంకు పటిష్ట ఏర్పాట్లు

మొదటిపేజి తరువాయి

పెదఅమిరంలోని నిర్మలా దేవి ఫంక్షన్ హాలు నందు గెజిట్ నెంబర్ వారీగా, సర్కిల్ వారీగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ విధానంతో మద్యం దుఖాణాలు అత్యంత పారదర్శకంగా కేటాయించడం జరుగుతుందన్నారు. కావున దరకాస్తుదారులు లేదా ఆథరైజెడ్ వ్యక్తులు నిర్దేశించిన సమయానికి తప్పకుండ హాజరుకావాలని తెలిపారు. దరఖాస్తుదారుడు తన అప్లికేషన్ ఫారం, ఎంట్రీ లేదా గేట్ పాస్ తప్పనిసరిగా తీసుకురావాల్సి ఉంటుందన్నారు.

## పశువుల డాక్టర్‌ను నియమించండి

మొదటిపేజి తరువాయి

తల్లి కాన్సర్‌తో బాధ పడుతుందని మంత్రి దృష్టికి తీసుకొని రాగా వెంటనే రూ,10 వేల ఆర్థిక సాయంగా మంత్రి అందజేశారు. మంత్రి వెంట గ్రామ ప్రముఖులు రాజా, ఎ, రమేష్,రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మల నిమజ్జనంతో ముగిసిన దసరా ఉత్సవాలు

**పెరవలి, మేజర్‌న్యూస్ :** గత పది రోజులుగా పెరవలి మండలంలోని వివిధ గ్రామాలలో కొలువై పూజలు అందుకున్న దుర్గమ్మలను అక్టోబర్ 13వ తేదీ ఆదివారం బ్యాండ్ మేళాలు డీజేలు తీన్మార్ డప్పులతో యువతీ యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా వీడ్కోలు పలుకుతూ గోదావరిలో నిమజ్జనం చేశారు. పెరవలి మండలం ముక్కామల గ్రామంలో దసరా శరన్నవరాత్రి వేడుకలలో భాగంగావేంద్ర వారి వీధిలో నెలకొల్పిన పుంతలో మునలమ్మ అమ్మవారి నిమజ్జన కార్యక్రమం తాళ్ల గూడెంలో నెలకొల్పిన దుర్గమ్మ నిమజ్జనం పెద్ద వీధిలో చింతాలమ్మ గుడి వద్ద నెలకొల్పిన దుర్గమ్మ నిమజ్జనాలు అక్టోబర్ 13వ తేదీ ఆదివారం తీన్మార్ డబ్బులు డీజే ల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. దసరా ఉత్సవాలు మొదలుకొని పది రోజులపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులు.

నిమజ్జనం సందర్భంగా గ్రామంలోని మహిళలు, యువకులు రంగుల చల్లుకుంటూ ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు గత 25 సంవత్సరాలుగా అంగరంగ వైభవంగా జరుగుతున్న ఈ దసరా ఉత్సవాలు ఈరోజుతో ముగిసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు.

# ధర్మాన్ని మనం రక్షిస్తే.. ఆ ధర్మం మనల్ని రక్షిస్తుంది

**– ఆధ్యాత్మిక పీఠాధిపతి ఉమర్ ఆలీషా**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ధర్మాన్ని మనం రక్షిస్తే... ఆ ధర్మం మనల్ని రక్షిస్తుందని విశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠాధిపతి ఉమర్ ఆలీషా అన్నారు. ఈ మేరకు పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఉమర్ ఆలీషా స్వామి వారి తండ్రి పరబ్రహ్మ మొహియుద్దీన్ బాద్షా స్వామి వారికి జీవిత చరమాంకం వరకు రిక్షాను నడిపిన రథ సారథి పెదపాటి ధర్మయ్య కాలం చేసినారని, వారి కుమారుడు అయిన రత్నం రాజు నిరుపేద అయిన కారణంగా... తనకు గృహం ప్రసాదించమని ప్రస్తుత పీఠాధిపతిని అభ్యర్థించారని పేర్కొన్నారు. పీఠాధిపతి ఉమర్ ఆలీషా ధర్మయ్య కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో... వారి తండ్రి చేసిన సేవలకు బదులుగా, అతని కోరిక మన్నించి గృహం నిర్మించాలనే అభ్యర్థన మేరకు, గృహం నిర్మించి ఇచ్చుట కొరకు, వారి అమృత హస్తములతో శంకుస్థాపన చేశారన్నారు. అదే విధంగా ఇటీవల కాలంలో మరణించిన సేవకురాలు అయిన నిరుపేద, మూగ మహిళ గుళ్ళ సూరీడమ్మ అంత్యక్రియలు నిర్వహించుటకు అయ్యే వ్యయాన్ని కూడా పీఠాధిపతి ఉమర్ ఆలీషా స్వామి వారు సహాయం చేశారని, ఈ కార్యక్రమంలో పీఠాధిపతి సోదరుడు అహ్మద్ ఆలీషా మరియు మెంటే సురేష్, తదితరులు పాల్గొన్నారని పీఠం కన్వీనర్ పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.




## రోడ్డు ప్రమాదంలో భవాని భక్తులకు తీవ్ర గాయాలు – ముగ్గురు పరిస్థితి విషమం





**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు ఆశ్రమ హాస్పిటల్ హైవే వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది.తుని నుండి విజయవాడ కనకదుర్గమ్మ దర్శనానికి టాటా మ్యాజిక్ ప్యాసింజర్ ఆటోలో వెళ్తున్న 13 మంది భవాని భక్తులు.బొలెరో పాల వాహనం ఢీ కొనడంతో రోడ్డు ప్రమాదం జరిగింది. పదిమందికి తీవ్ర గాయాలు కాగా ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టిన హైవే పోలీసులు. వైద్యం కోసం 108 వాహనాలలో ఏలూరు సర్వజన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## చికెన్ వ్యర్థాలను రవాణా చేసే వాహనలు సీజ్



**పెదపాడు,మేజర్ న్యూస్:** పెదపాడు ఎస్ఐకి రాబడిన సమాచారం మేరకు వారి సిబ్బందితో వసంతపాడు,కొత్తగూడెం గ్రామంలో తనిఖీలు నిర్వహించగా ఎపి 39 విసి 2124 టాటా వాహనం,ఎపి 39 యుహెచ్ 6126 టాటా వాహనం ఎచర్ ట్రక్కులను స్వాధీనం చేసుకున్నారు. చికెన్ వ్యర్థాలను చేపల చెరువులకు సరఫరా చేస్తున్నటువంటి వాహనాలు అదుపులోనికి తీసుకుని డ్రైవర్లు,చేపల చెరువుల యజమానులపై చర్యలు తీసుకుంటున్న ఎస్సై కట్టా శారదా సతీష్. చికెన్ వ్యర్థాలను ధ్వంసం చేసి వాహన యజమానులు,డ్రైవర్ల పై కేసులు నమోదు చేసిన ఇన్చార్జి ఎస్ఐ తెలిపారు.

## శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో కార్తీకమాస ఏర్పాట్లు



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానము నందు నవంబర్ 2వ తేదీ నుండి కార్తీకమాస మహోత్సవలు ప్రారంభమగుచ్చున్నందున పందిర్లు ఏర్పాట్లు పరిశీలించారు. శుక్రవారం ఉదయం గం.8.30ని.లకు శ్రీ స్వామి వారి దేవస్థానం సహాయ కమీషనర్,కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి చందన,అర్చకులు, వేదపండితులు పూజా కార్యక్రమం నిర్వహించి పందిరి రాట వేయడమైనది. ఈ పూజా కార్యక్రమములో ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ,కూరగంటి రంగారావు,బి.రాజ్ కుమార్ పాల్గొనినారు.

# ఆదర్శ వాది ఒబిలిశెట్టి రాధాకృష్ణ బాబురావు



ఏలూరు,మేజర్ న్యూస్ : స్థానిక పెరుగు చెట్టు సంగులూరి ఫంక్షన్ హాల్ లో వాసవి క్లబ్ ద్వారకా తిరుమల గోల్డ్ అతిథ్యంతో ఏర్పాటు చేసిన ప్రాంతీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వేదా మధు సుదన్ మాట్లాడుతూ ద్వారకా తిరుమల మండలం దొరసానిపాడు గ్రామంలో ఆది దంపతుల్లాంటి గంగరాజు వెంకమ్మ దంపతులకు 10 జూన్ 1945లో ఒబిలిశెట్టి రాధాకృష్ణ బాబురావు 5వ సంతానంగా జన్మించారు. ఆయనకి నలుగురు అక్కలు, ఇద్దరు తమ్ముళ్లు,ఒక చెల్లి కలిగియున్నారు. వీరు చిన్ననాటి నుండే ఉన్నత ప్రమాణాలతో విద్యను అభ్యసించి తాను ఆడే ఆటలలో కెప్టెన్‌గా వ్యవహరించేవారు. పలుదేవాలయాలకు విరాళాలు ఇస్తూ. అనేక స్కూళ్లలో,చుట్టు ప్రక్కన ఊర్లలో స్వతంత్ర సమరయోధుల,దేశ నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేస్తూ. ఆర్థికంగా ధన రూపేన సహాయం అందించేవారు.ఆనాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్"వై.యస్.రాజశేఖర్ రెడ్డిచే రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహితగా,హైదరాబాదులో ఇందిరా ప్రియదర్శిని అవార్డు పురస్కారం పొందారు.

1967 నుండి 2003 వరకు మున్సిపాలిటీ స్కూలు లో ఉపాధ్యాయులుగా పనిచేసి పదవి విరమణ చేశారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నందు అనేక పదవులు పొంది ప్రస్తుతం రీజనల్ చైర్మన్‌గా పదవిని కొనసాగిస్తున్నారు. వీరు 2021లో వాసవి క్లబ్ విజయవాడ వారికి నూతన భవన నిర్మాణం కొరకు రెండు లక్షల రూపాయలు విరాళం అందజేశారు. ప్రస్తుతం ఏలూరు మానవత స్వచ్ఛంద సేవా సంస్థలలో సభ్యులుగా ప్రయాణం కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జూలూరి కాశీ విశ్వనాథం,కొనకళ్ళ జగదీష్,ఉడత లక్ష్మణరావు,ఊటుకూరి కిరణ్ కుమార్,మున్నలూరి లక్ష్మీరాధ సోషల్ వర్కర్ గొంతిన రామకృష్ణ, మానవత అజయ్ బాబు,వి.బాపూజీ,గట్టుపల్లి నాగ వెంకట మాధవి, పబ్బిశెట్టి వినేష్,అప్పన మల్లికార్జునరావు, వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దంత వైద్య ఆసుపత్రిని ప్రారంభించిన చైర్ పర్సన్



నర్సాపురం,మేజర్ న్యూస్ : పురపాలక సంఘ పరిధిలోని జ్యోతి హాస్టల్ దగ్గర, మిషన్ హై స్కూల్ రోడ్ నందు రవి రాజు డెంటల్ క్లినిక్ ను చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ పునః ప్రారంభించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో 23వ వార్డు కౌన్సిలర్‌కావలి రామసీత,రేవు రాంబాబు,కావాలి నాని,పతివాడ మార్కండేయులు, పెమ్మాడి మెహన్ లాల్ తదితరులుపాల్గొన్నారు.

## కోళ్ళ వ్యర్థాలు తరలిస్తున్న వాహనం సీజ్ ముగ్గురు అరెస్ట్

జీలుగుమిల్లి,మేజర్ న్యూస్: కోళ్ళ వ్యర్థాలను తరలిస్తున్న వ్యాను సీజ్ చేసి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ కె.నాగేశ్వరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం తమకు రాబడిన సమాచారం మేరకు వాహనాలు తనిఖీ చేస్తుండగా తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నుంచి ఆంధ్రాలోని నిడమర్రు మండలం తోక లపల్లి గ్రామంలోని చేపల చెరువులకు కోళ్ల వ్యర్థాలను వ్యాన్‌లో తరలిస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు.

కోళ్ల వ్యర్థాలను చేపలకు మేతగా ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. కోళ్ల వ్యర్థాలు చేపలకు మేతగా వేయడం వలన ప్రజలు అనారోగ్యాల పాలవడమే కాకుండా అంటు వ్యాధుల ప్రభలే అవకాశం ఉండటంతో వాహనాన్ని సీజ్ చేసి వ్యర్థాలు తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు.

## మందాలమ్మ అమ్మకి కర్ణాభరణాలను అందించిన శ్రీనివాస్ దంపతులు



పెనుగొండ,మేజర్ న్యూస్ : పెనుగొండ మండలం వడలి గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ మందాలమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధిలో భాగంగా వడలి గ్రామనివాసి, ఉద్యోగరీత్యా హైదారాబాద్ నందు విధులు నిర్వర్తిస్తున్న ఓరుగంటి నరసింహమూర్తి, పద్మావతి దంపతుల ద్వితీయ కుమారుడు ఓరుగంటి శ్రీనివాస్ భార్య డాక్టర్ నందన దంపతుల కుమారుడు శ్రీషణ్ముఖ వల్లభ కుటుంబసభ్యులు విజయదశమి పర్వదినం సందర్భంగా గ్రామదేవత మందాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి 34 గ్రాముల బరువుగల బంగారు కర్ణాభరణాలను ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో అమ్మవారికి బహుకరించారు .అనంతరం ఆలయాన్ని సందర్శించి ఆలయ నిర్వహణ విధి విధానాలపట్ల ఆకర్షితులై కమిటీ సభ్యులను అభినందించారు.ఆలయ కమిటీ సభ్యులు ఉప్పలపాటి చంటి మాట్లాడుతూ శ్రీనివాస్ దంపతులను స్ఫూర్తిగా తీసుకుని భక్తులు ఆలయ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.

# పట్టభద్రుల ఓటు నమోదు చేయించుకోవాలి



కైకలూరు,మేజర్ న్యూస్: స్థానిక ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ స్వగ్రామం అయిన వరాహపట్నం గ్రామంలో ఆయన నివాసం వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. కైకలూరు నియోజకవర్గం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి బంగా సాంబిరెడ్డి అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎలక్షన్ నేపథ్యంలో నియోజకవర్గంలో 2020-2021 విద్య సంవత్సరానికి డిగ్రీ పూర్తి చేసుకున్న ప్రతి పట్టభద్రులు ఓటు నమోదు చేయించి కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టభద్రుల భద్రత కేవలం కూటమి ప్రభుత్వానికె సాధ్యపడుతుందని, కూటమి అధికారంలోకి రాగానే ప్రజలకు అనేక సంక్షేమ ఫలాలు అందించారని అన్నారు. గ్రామాల్లో ఉన్న గ్రాడ్యు మేషన్ అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేసి కూటమి అభ్యర్థిని గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్, పూల రామచంద్రరావు (రాజి) మాజీ జెడ్పిటిసి సభ్యురాలు బొమ్మన బోయిన విజయలక్ష్మి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ





పాలకొల్లు , మేజర్ న్యూస్: స్థానిక 18 వ వార్డు సేవ్ ది హంగ్రీ మినిస్ట్రీ సోషల్ ఆర్గనైజేషన్ సేవా సంస్థ నందు కే. జకరయ్య ఆధ్వర్యంలో వైద్య శిబిరం, సైకిళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ పాల్గొన్నారు,ఆయన చేతుల మీదుగ అందజేశారు, ఈ సందర్భంగా తాతాజీ మాట్లాడుతూ ఇటువంటి స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి సేవలు చేయడం ఆనందదాయకం అన్నారు,ఈ కార్యక్రమంలో చెన్ను విజయ్,పెచ్చెట్టి కృష్ణాజి ,పాలపర్తి కృప నాథ్ ,కొండ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేలంలో శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి అమ్మవారి లడ్డు ధర రూ.10వేలు





జీలుగుమిల్లి,మేజర్ న్యూస్: జీలుగుమిల్లిలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో తొమ్మిది రోజులు పూజలు అందుకున్న లడ్డు ప్రసాదాన్ని వేలంపాట నిర్వహించగా పదివేల రూపాయలకు వంకవారి గూడెం గ్రామానికి చెందిన ఉండవల్లి నరేష్, దుర్గా అంజలి దంపతులు దక్కించుకున్నారు. దసరా నవరాత్రులలో భాగంగా శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఎంతో వైభవంగా విశిష్ట పూజలను నిర్వహించారు. భవాని మాల దీక్ష స్వీకరించి భవానిలతో నిత్య పూజలు ప్రత్యేక పూజలు జరిగాయి. ఆఖరి రోజు విజయదశమి సందర్భంగా భవాని దీక్ష మాలదారులు ఇరుముడి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద మహా అన్న సమారాధన చేపట్టారు. కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి ప్రజలను ఆదరిస్తున్నారని భక్తులు పేర్కొన్నారు. అమ్మవారిని దర్శించు కొన్న భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు మూర్తి రాజు పేర్కొన్నారు.

## శ్రీ అమ్మవారి అలంకారాలు చేసిన శిల్పులకు సత్కారం



పాలకొల్లు,మేజర్ న్యూస్: శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో శరన్నవరాత్రులు సందర్భంగా 10 రోజులు శ్రీ అమ్మవారి అలంకారంలు చేసిన శిల్పులకు వారి సిబ్బందికి, వారికి సహకరించిన అర్చక స్వాములకు,నవరాత్రుల ఆఖరు రోజు అయ్యినందున దుశ్శాలువాలుతో సత్కరించారు. సత్కారాలు పొందిన వారు వెంకటరావు,మిద్దె పాండురంగారావు, కుంపట్ల శివ పద్మనాభ రావు,కుంపట్ల శ్రీనివాసరావు,యం.రాము, సన్నిధి రాజు రామకృష్ణ మూర్తి,కోట అనిల్ కుమార్లకు ఆలయ కార్య నిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చేశారు.

# వాసవి మాతకు అభిషేకాలు, హెూమాలు, పూర్ణాహుతి, పూలంగి సేవ





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్‌లో వేంచేసి ఉన్న శ్రీవాసవికన్యకాపరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో దసరా శరన్నవరాత్రులు పూర్తిఅయినసందర్భంగా ఈరోజుఅమ్మవారికి ఫల రసాలతో సుగంధద్రవ్యాలతో పాలుపెరుగు,నెయ్యి, పసుపు కుంకుమ, గంధం, పన్నీరులతో వాసవి మాతను అభిషేకించారు.108 వెండి కలిశాలలో సుగంధద్రవ్యాలు ఫలరసాలు నింపి పూజాధి కార్యక్రమాలు నిర్వహించి, 108 కలశాలను శిరస్సును ధరించి భక్తులు ఆలయ ప్రదక్షిణ చేశారు. ప్రదక్షిణల అనంతరం అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. బ్రహ్మశ్రీ రామం వారి నేతృత్వంలో ప్రభాకర్ శర్మ, పండిత విధ్వంసుల పూజాధి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండగా చెక్క వెంకట రమా రమణమూర్తి రాధా దంపతులు, కొర్లేపర శ్రీరామచంద్రమూర్తి దంపతులు హెూమాధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అమ్మవారికి మహిళలు లలిత సహస్ర పారాయణం, కుంకుమార్చనలు నిర్వహించారు. పూర్ణాహుతి అనంతరం వివిధ రకాలైన పుష్పములతో అమ్మవారిని విశేషంగా అలంకరించి పూలంగి సేవలో అమ్మవారు దర్శన ఇచ్చినారు. వచ్చిన భక్తులకు నీరాజన మంత్రపుష్పము తీర్థ ప్రసాదములు పురోహితులు అందజేశారు. అనంతరం జరిగిన అన్నప్రసాద వితరణలో సుమారు 1500 మందికి అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు వబలిశెట్టి నటరాజ్, అధ్యక్షులు కొర్లేపర రాము, కార్యదర్శి నున్న సుందర్ రావు, కోశాధికారి భోగవిల్లి రమేష్, ఆలయ కార్యదర్శులు ఆలపాటి సత్యనారాయణ ఆలపాటి చిన్న, వాసవి క్లబ్ అధ్యక్షులు నున్న ఆనంద్, డైరెక్టర్లు, ప్రత్యేక ఆహ్వానితులు, పూర్వాధ్యక్షులు, ఆర్యవైశ్య ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## బార్ అసోసియేషన్‌చే రూ.1 లక్ష 11 వేల 111లు వరద బాధితులకు సహాయం



భీమవరం,మేజర్‌న్యూస్ : విజయవాడ వరద బాధితులకు , భీమవరం బార్ అసోసియేషన్ తరపున సీఎం రిలీఫ్ ఫండ్ నిమిత్తం,స్థానికశాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు (అంజి బాబు)కి రూ. 1లక్ష11వేల111రూపాయలు అందజేశారు, ఈకార్యక్రమంలో బార్ అధ్యక్షులు న్యూటన్, ఉపాధ్యక్షులు వెంకటరావు, కార్యదర్శి ప్రసన్న కుమార్, సహాయ కార్యదర్శి జవ్వాది సత్తిబాబు,కోశాధికారి పరవ్రావు తదితరులు పాల్గొన్నారు.

## కొప్పర్రులో భారీ అన్న సమారాధన



నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ : మండలంలోని కొప్పర్రు గ్రామంలో విజయదశమి సందర్భంగా శ్రీ శిరిడి సాయిబాబా ఆలయం వద్దభారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. శనివారం జరిగినఈ కార్యక్రమంలో పరిసర ప్రాంత గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విజయదశమి సందర్భంగా ప్రత్యేక పూజలునిర్వహించారు.పోలిశెట్టి ఆంజనేయులు,అమ్మాని కుమారుడు రాజేంద్రప్రసాద్,చందు పూర్ణచంద్రరావు, ఉషారాణిల కుమార్తెలు రజని, రమణిల ఆర్థిక సహాయంతో అన్న సమారాధన ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ తెలిపింది.

## సమయాన్ని వృధా చేయకుండా ఓట్లు వేయాలి

**- నాయకర్,కొత్తపల్లి**




**నరసాపురం,మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నందు పట్టభద్రుల యం యల్ సి ఎన్నికలఅవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఆదివారం జరిగినఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్,మాజీ మంత్రికొత్తపల్లి సుబ్బారాయుడు, ఏపీ ఐఐసి చైర్మన్‌జిల్లాపార్టీ అధ్యక్షులుమంతెన రామరాజు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీఇంచార్జిపొత్తూరి రామరాజు, చిరంజీవి రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ ఓట్ రిజిస్ట్రేషన్ ప్రాసెస్ తెలియజేశారు. సమయాన్ని వృధా చేయకుండా అందరూ తమ ఓట్లను రిజిస్టర్ చేసుకోవలన్నారు.ఈ కార్యక్రమంలో నర్సాపురం నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ జగదాంబ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని జీలుగుమిల్లిలో వేంచేసి ఉన్న శ్రీశ్రీ జగదాంబ అమ్మవారిని పోలవరం శాసనసభ్యులు చిర్రిబాలరాజు దర్శించుకున్నారు.ఆలయ పండితులు చిరంజీవి శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలుచేసి శాసనసభ్యులకు తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండేలా దీవించాలని కోరుకున్నట్లు వెల్లడించారు. ఆలయానికి విచ్చేసిన శాసనసభ్యులకు పూర్ణకుంభంతో ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొండపల్లి దుర్గాప్రసాద్, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటిరాము, కోలాధర్మరాజు,సరిపల్లి సత్యనారాయణ రాజు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి గేట్లు తెరిస్తే ప్రతిపక్షమే ఉండదు

**- ఎమ్మెల్యే నాయకర్,కొత్తపల్లి**



**మొగల్తూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని శాసనసభ్యులు బొమ్మిడినాయకర్, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడులు అన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై మొగల్తూరు గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ బోణం నరసింహారావు, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యులు దోసనపూడి జ్యోతి మహేశ్వరి, దొరబాబు ల ఆధ్వర్యంలో సుమారు 200 మంది జనసేన పార్టీలోకి చేరారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమ సందర్భంగా మొగల్తూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం గేటులు తెరిస్తే ప్రతిపక్ష పార్టీయే ఉండదని వారు అన్నారు. రాష్ట్రంలో రహదారులు డ్రైనేజీ త్రాగునీటి సమస్యలు కూటమి ప్రభుత్వంతో పరిష్కారం అవుతాయని అన్నారు. పార్టీలోచేరినవారి పార్టీ అభివృద్ధికి పాటు పడాలని సూచించారు.

ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి జనసేన పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం బొమ్మిడి నాయకర్ కొత్తపల్లి సుబ్బారాయుడు లను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ,కలవగొలను తాతాజీ,జక్కం బాబ్జికొల్లాటిగోపికృష్ణ,కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని,ఆకన చంద్రశేఖర్,బందెల రవీంద్ర,మేడిది బాబ్జి చల్ల దాన్నయ్యానాయుడు,నిప్పులేటి తారకరామారావు, వాతాడి కనకరాజు, ఇంజేటి దానం ,గుబ్బల మారాజులక్కు బాబి,దాసరి కృష్ణాజి, దూసనపూడి సత్యనారాయణ పాల్గొన్నారు.

# సర్వ మాలధారణ స్వాములకు భిక్ష కార్యక్రమం

**- ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే బడేటి చంటి, రెడ్డి అప్పల నాయుడు**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** బాలాజీ థియేటర్ రోడ్డులో ఉన్న శ్రీ లింగమల్లు శ్రీనివాసేంద్ర బాబు రైస్ మిల్లు ప్రాంగణం నందుఆదివారం సర్వ మాలధారణ స్వాములకు మండల రోజులపాటు భిక్ష కార్యక్రమాన్ని అయ్యప్ప అన్నసమారాధనోత్సవ కమిటీవారి ఆధ్వర్య ంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొదటి రోజు శ్రీశ్రీశ్రీమహాలక్ష్మీ గణపతి హెూమాన్ని లింగమల్లు శ్రీనివాసేంద్ర బాబు, ఉషారాణి దంపతులు, లింగమల్లు సంతోష్ హారిక దంపతులు,తటపర్తి దీప్తిమోహన్, కీర్తి అరవింద దంపతులచే ఎంతోశాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి),ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు హాజరై భిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత 20 సంవత్సరాలుగా శ్రీ లింగమల్లు శ్రీనివాస్ బృందం,అయ్యప్ప అన్నసమారాధనోత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో స్వాములకు ఉదయం వచ్చి మధ్యాహ్నం భిక్షాకార్యక్రమాన్నిఏర్పాటు చేయడం అభినందనీయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలోఏలూరుఅయ్యప్ప అన్నసమారాధ నోత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు దివ్యశ్రీ మోటూరి కనకేశ్వరరావు ,గౌరవ అధ్యక్షులు నూకల రామకృష్ణ,గౌరవ సలహాదారులు తడికమళ్ళ ప్రసాద్ గురుస్వామి, అధ్యక్షులు లింగమల్లు శ్రీనివాసేంద్ర బాబు, కార్యవర్గ సభ్యులు లింగమల్లు సంతోష స్వామి, కందులజగన్మోహన్‌రావు, ఉక్కుర్తిరాంబాబు స్వామి, బి.జి.కె.మురళీధర్, నూకల తిరుమల రావు, మోటూరి గంగాధర్‌రావు,బి.వి.అప్పారావు,మరదాని శ్రీనివాసరావు, జగపతి మనోహరం స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ది జాం పేట అర్బన్ బ్యాంకు ప్రారంభించిన మంత్రి డాక్టర్ 'నిమ్మల'





పాలకొల్లు,మేజర్ న్యూస్: స్థానిక పోస్టాఫీసు పక్కన జాం పేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ నూతన 11వ బ్రాంచిని మంత్రి రామానాయుడు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ పాలకొల్లు పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు అందరికీ డిపాజిట్లు, లోనులు,తదితర లావాదేవీలు జరుపుకు నుటకు చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ది జాం పేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ బ్యాంకు నమ్మకానికి, విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. రాజమహేంద్రవరంలోని జాం పేటలో చేనేత కార్మికులు ,సామాన్య ప్రజానీకానికి అలంబనగా 98 సంవత్సరాల క్రితం ప్రారంభమై అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు బ్యాంకింగు మంచి వ్యాపార స్థాయికి చేరిందన్నారు.బొమ్మన వారి నిర్వహణలో బ్యాంకులు పనితీరు బాగుంటుందని, ప్రజలు మన్ననలు పొందుతారన్నారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ సహకార శాఖ అధికారి కె.వెంకటేశ్వర రావు,ది జాం పేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ బొమ్మన జయకుమార్, వైస్ చైర్మన్ రొబ్బి విజయ శేఖరు, యన్ఏయఫ్సిసి యుబి డైరెక్టరు చలసాని రాఘవేంద్ర రావు, చల్లా శంకర రావు, కోళ్ళ అచ్యుత రామారావు, యం.వెంకట రత్నం, ఛాంబరు ఆఫ్ కామర్సు ప్రెసిడెంటు కారుమూరి వెంకటరత్న నరసింహారావు, నాయకులు జీవి, పేచ్చెట్టి బాబు,వట్టం గణేష్,బాసిన సత్యనారాయణ,యర్రా శివాజీ,బి. చంద్రశేఖరు, పాలకవర్గ సభ్యులు, బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో అన్నదానం



తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: తాడేపల్లిగూడెం మండలం పడాలలో వేంచేసి ఉన్న అయ్యప్ప స్వామి సన్నిధిలో ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం ఈ నెల 13 అనగా ఈరోజు ఆదివారం నుండి నవంబర్ 13 వరకు క్రీస్తు శేషులు కొవ్వూరు గాంధీ రెడ్డి, హేమ మిత్ర నర్సారెడ్డి ఇలా జ్ఞాపకార్థం గాంధీ రెడ్డి సతీమణి అమ్మాజీ అన్నదానం నిర్వహిస్తున్నారు. ఈ సదవకాశాన్ని అయ్యప్ప మాలదారులందరు సద్వినియోగం చేసుకోవాలని ఆలయ కమిటీ గ్రంధి సత్యనారాయణ, నిమ్మల బాబ్జి, ద్వారంపూడి దేవరాజు రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూరి బాబు, వెన్న స్వామి, కాళ్ల త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# 18న సుభోద నిలయంచే వివిధ పోటీల విజేతలకు బహుమతులు



ఏలూరు,మేజర్‌న్యూస్:ఏలూరు ఎన్ఆర్‌పేట కెపిసింగ్‌వీధిలోని సుభోద నిలయం,(పోలైన్ మీడియా సెంటర్) సెయింట్ థెరిసా మహిళా కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన శుక్రవారం వివిధ పోటీల విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సుభోద నిలయం రెక్టార్ రెవ. ఫాదర్. ఆల్ఫోన్స్ ఎలింగేకల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సుభోద నిలయం 40 వ వార్షికోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఇటీవల సెయింట్ ఆన్స్,సెయింట్ థెరిసా విద్యార్థినీలకు సెయింట్ థెరిస్సా కళాశాలలో నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యాసరచన, షార్ట్‌స్టోరీ,జానపద నృత్యాలు, స్కిట్లు,డాన్స్ పోటీలలో విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు ఇవ్వనున్నట్లు ఫాదర్ ఆల్ఫోన్స్ తెలిపారు.

18 తేదీ ఉదయం 10.30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ సీఎం పీఠంవికార్ జనరల్ ఫాదర్ డా.పి.బాల, సీనియర్ జర్నలిస్ట్, ఎమ్‌టీవీ ఛానల్ చైర్మన్ కాగిత మాణిక్యరావు, సెయింట్ థెరిసా మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ,రెవ.ఫాదర్ వర్గీస్ గ్లాలినియన్ (ఎస్ఎస్‌పి,విజయవాడ) తదితరులు హాజరవుతారని వివరించారు.

# కార్యకర్తకు అండగా నిలిచిన వైసీపీ నాయకులు



పెంటపాడు,మేజర్ న్యూస్: పెంటపాడు కూనగరపేటకు చెందిన వైసీపీ నాయకుడు ఉండ్రాజవరపు గోపి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో విజయవాడ మణిపాల్, ట్రినిటీ హాస్పటల్ చికిత్స పొంది గత ఐదు నెలల నుండి అనారోగ్యంతో ఉన్న వైయస్సార్సీపి నాయకుడు ఉండ్రాజవరపు గోపికి వైసీపీ నాయకులు తమ వంతు సహకారాన్ని అందించారు. పార్టీలో కీలక నేతగా వ్యవహరించిన గోపిఆర్థికంగా కృంగిపోవడంతో పార్టీకి చెందినతోటినాయకులు స్పందించిన గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ కొవ్వూరి ప్రసాద్ రెడ్డి రూ10 వేల ఎంపీటీసీ రెడ్డి సూరిబాబు,జామి కృష్ణ,బర్ల జయ బాబు, రాంబాబులు తలా రూ.5వేలు సహకారాన్ని అందించి మేమున్నామంటూ భరోసా కల్పించినందుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# చర్చికి రూ.1 లక్ష విరాళం ఇచ్చిన వైసిపి నేత వడ్డీ రఘురాం



తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: తాడేపల్లిగూడెం మండలం వెంకట్రావుపాలెంలో వైయస్సార్సీపి రాష్ట్ర రైతు విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డీ రఘురాం నాయుడు చర్చి నిర్మాణానికి తనవంతుగా లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. గ్రామంలో పర్యటించిన రఘురాం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పార్టీ కార్యకర్తలు యువత ఆయనకు స్వాగతం పలికారు. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న చర్చ్ నిర్మాణానికి 30వేలు అందచేశారు. మిగిలిన 70 వేలు త్వరలోనే అందచేస్తామన్నారు. ఈ సందర్భంగా వడ్డీ రఘురామ్ నాయుడు మాట్లాడుతూ చర్చ్‌కు సంబంధించి ఎటువంటి సహకారం కావాలన్న తాను ఉన్నానని హామీ ఇచ్చారు. ఆ యేసుక్రీస్తు కృప వలన తనకు విరాళం అందించే అవకాశం రావడం ఎంతో అదృష్టమన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటరన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, ఎంపిపి పి.శేషులత, మాజీ కొప్పులవెలమ కార్పోరేషన్ డైరెక్టర్ గొర్రెల శ్రీనివాస్, సర్పంచ్‌లు ఎలిపే గాంధీ,చంద్ర శ్రీనుబాబు, ఆర్.లక్ష్మణరావు, ఎంపీటీసీలు దారపురెడ్డి శ్రీనివాస్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయులు పేరాల రామలింగేశ్వర రావు :ఆర్టీవో దాసిరాజు




నరసాపురం, మేజర్‌న్యూస్ : స్థానిక వైయన్ యం కళాశాల పిజి సెమినార్ హాల్లో దివ్యశ్రీ పేరాల రామలింగేశ్వర రావు శతజయంతి అక్షరోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీకృష్ణ కళ్యాణి కింకిని పద్య కావ్యాన్ని ప్రముఖులు ఆవిష్కరించారు. శనివారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్టీవో దాసి రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ శ్రీకృష్ణ కళ్యాణ కింకిని పద్య కావ్యం సాహితీ ప్రియులకు ఆభరణం లాంటిదని అభివర్ణించారు. స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ సాహిత్య ప్రియులైన పేరాలకుటుంబంనుండి రామలింగేశ్వర రావు రచించిన పద్య కావ్యం అపురూపమన్నారు. శ్రీకృష్ణ రుక్మిణి కళ్యాణాన్ని అపురూపంగా వర్ణించారని కొనియాడారు. తండ్రి జ్ఞాపకార్థం సాహిత్య కార్యక్రమాన్ని శతవసంతాల తర్వాత నిర్వహించిన కుటుంబ సభ్యులను బొమ్మిడి నాయకర్ అభినందించారు.రాష్ట్రపతి అవార్డుగ్రహీత బేతవోలు రామ బ్రహ్మం మాట్లాడుతూ పేరాల రామలింగేశ్వరరావు యల్ఐసి ఉద్యోగిగా కాకుండాసాహితీ రంగంలోనూ ప్రత్యేకతను నిరూపించుకున్నారన్నారు. మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు మాట్లాడుతూ తండ్రి పేరుతో మంచి కార్యక్రమాన్ని పేరాల కుటుంబం ఏర్పాటు చేయటం ఆదర్శనీయమన్నారు. మరో ముఖ్య అతిథి కడిమిళ్ళ వరప్రసాదు సహస్రావధాని మాట్లాడుతూ రుక్మిణికళ్యాణ పద్య కావ్యాన్ని రామలింగేశ్వర రావు అపురూపంగా ఆవిష్కరించి సాహితీ ప్రియులకు మంచి కానుకగా ఇచ్చారన్నారు.

ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కమీషనరు అంజయ్య, వై యన్ యం కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంటు డాక్టరు చినమిల్లి సత్యనారాయణ రావు, సాహితీ ప్రియులు, పట్టణ ప్రముఖులు, ప్రముఖ వ్యాఖ్యాత చక్రవధానుల రెడ్డప్ప దవేజి, పేరాల కుటుంబ సభ్యులు పేరాల మోహన్, పేరాల శ్రీనివాసు,పేరాల సత్యానంద్ , పేరాల స్వరాజ్యలక్ష్మి,పేరాలహరిప్రియ, బంధుమిత్రులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పితాని



పెనుగొండ,మేజర్‌న్యూస్:ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీనగరేశ్వర మహిషాసురమర్దిని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఆలయంలో అమ్మవార్లను కుటుంబసమేతంగా దర్శించుకోని విశేషపూజలు నిర్వహించారు.ఈసందర్భంగా వేదపండితులు మంత్రోచ్చారణతో పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. దసరా ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని విజయాలు సాధించాలని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని కోరుకున్నారు. కార్యకార్య నిర్వహణ అధికారి రామ పెద్దింట్లు,ఆలయ అధికారులు , కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ అభ్యర్థుల కోసం ఉచిత శిక్షణ

## - ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



పెదవేగి,మేజర్ న్యూస్: మెగా డీఎస్సీ 2024కు సంబంధించి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏలూరులో నిర్వహించనున్న ఉచిత శిక్షణ తరగతుల కార్యక్రమ వివరాల బ్రోచర్ ను విజయ దశమి పర్వ దినాన దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు డీఎస్సీ ఆశావహులకు శిక్షణ తరగతుల అప్లికేషన్లు అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో విడుదల చేయనున్న మెగా డీఎస్సీ నోటిఫికేషన్లో దెందులూరు నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు సాధించేల నిరుద్యోగ అభ్యర్థులకు డీఎస్సీ పై 100 రోజుల ఉచిత శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నమని, శిక్షణ సమయంలో అభ్యర్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ ఇవ్వటంతో పాటు ఉచితంగా భోజన సౌకర్యం కూడా కల్పిస్తామని, అభ్యర్థులకు శిక్షణ నిమిత్తం ఒక్క రూపాయి కూడా చార్జి లేకుండా శిక్షణ అంతా పూర్తి ఉచితంగా అందిస్తామని తెలిపారు. ఈ నెల 12వ తేదీ నుంచి 22వ తేదీ వరకు దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో అభ్యర్థుల వివరాలు నమోదు చేయటం జరుగుతుందని, అక్టోబర్ 27 వ తేదీ నుంచి ఏలూరు లోని కెపిడిటి హై స్కూల్ ఆడిటోరియంలో 100 రోజుల శిక్షణ శిబిరం ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీల అధ్యక్షులు బొప్పన సుధా, లావేటి శ్రీనివాస్, మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు) ,నంబూరి నాగరాజు, టిడిపి నాయకులు తాతా సత్యనారాయణ, ఉప్పలపాటి రామ్ ప్రసాద్, గుత్తా అనిల్, మొతుకూరి నాని, జమలయ్య, శిక్షణ శిబిరం పర్యవేక్షకులు కడియాల కృష్ణారావు, పోలవరపు దేవరత్నాకర రావు, నాగేంద్ర సహా పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

## - అధికారులకు జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశం



భీమవరం, మేజర్ న్యూస్: బంగాళా ఖాతంలో అల్పపీడనం ఏర్పడనున్న నేపథ్యంలో జిల్లాలో అక్టోబర్ 14,15 తేదీల్లో తేలికపాటి వర్షాలు, 16వ తేదీన భారీ వర్షాలు కురిసే అవకాశమున్న నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో జిల్లాలో వర్షాల ప్రభావానికి గురయ్యే ప్రాంతాలను గుర్తించి, ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.కాలువలు, వరద నీటి మార్గాల పరిశుభ్రత మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పట్టణాలు, పల్లెల్లోని కాలువలు, డ్రైనేజీ మార్గాలను వెంటనే శుభ్రం చేయించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీటి నిల్వలు, అడ్డంకులను నివారించడం ప్లాస్టిక్,ఇతర వ్యర్థాలు వర్షపు నీటి ప్రవాహాన్ని అడ్డుకోవడం కాకుండా ఉండేందుకు ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని పల్లెలు, పట్టణాల అధికారులకు సూచించారు. అప్రమత్తంగా ఉండడంపై నిరంతరం పర్యవేక్షణ అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు,జల వనరుల శాఖ అధికారులు, జిల్లా అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయం చేసుకుని అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించేలా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలు జిల్లా అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# విద్యుదాఘాతానికి గురై యువకుడు మృతి

పెదవేగి,మేజర్ న్యూస్ : జేసీబీని నీటితో శుభ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురైి ఓ యువకుడు మృతిచెందాడు. పెదవేగిఎస్ఐ కె.రామ కృష్ణ తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. పెదవేగి మండలం జగన్నాదమరానికి చెందిన మాత్రపు వెం.కటేశ్వరరావు అదే గ్రామానికి చెందిన సమీప బందువుకు చెందిన జేసీబీపై పనిచేస్తున్నాడు. ఆదివారం ఉదయం జెసీబిని మోటారు ఉపయోగించి పైపుద్వారా నీటితో శుభ్రం చేస్తున్నాడు. ఈ సమయంలో మోటారునుంచి నీటిద్వారా విద్యుత్ ప్రవహించి, మాత్రమే వెం: భటేశ్వరరావు (25) అక్కడికక్కడే మృతిచెందాడు.

పంచనామా అనంతరం శవపరీక్షకు మృతదేహాన్ని ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలిం మని,ఈ మేరకు కేసునమోదు చేసి, ద్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రామకపు తెలిపారు.

# పోలీసుల దాతృత్వం - భవానీ భక్తులకు ఎస్పి బాసట

ఏలూరు,మేజర్న్యూస్: పోలీస్ ఉద్యోగ నిర్వహణలో కఠినత్వమే కాకుండా ప్రజలకు పోలీసు వారు సహాయ సహకారాలు అమలు చేస్తారు అని మరొక్కసారి మానవత్వాన్ని చాటుకున్న ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్. దసరా ఉత్సవాలను పురస్కరించుకుని వివిధ ప్రాంతాల నుండి విజయవాడకు భవాని భక్తులు కాలి నడకన విజయవాడ వెళ్లే తిరుగు ప్రయాణం అయిన భక్తులకు మంచి నీరు,అల్పాహారం,మజ్జిగను కలపర్రు టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన ఏలూరు జిల్లా ఎస్పీ . భవాని భక్తులకు జిల్లా ఎస్పీ స్వయముగా అల్పాహారాన్ని, బిస్కెట్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లు , మజ్జిగను మంచినీళ్లు సరఫరా చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వివిధ ప్రాంతాల్లో నుండి విజయవాడ అమ్మ వారిని దర్శించుకుని తిరుగు ప్రయాణం అయ్యే భవాని భక్తులు జాగ్రత్తగా రోడ్డుకు ప్రక్కగా సర్వీస్ రోడ్ నందు నుండి ప్రయాణం చేయాలని, హైవేలలో నడిచే వెళ్లే భవాని భక్తులకు ఏలూరు జిల్లా ఎస్పీ,నేషనల్ హైవేపై వెళ్లి సమయాలలో ఒకరికి ఒకరు వాహనాల రాకపోకలను



గమనిస్తూ గమ్యస్థానానికి చేరుకుని భవాని భక్తులు వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న రోడ్ సేఫ్టీ మొబైల్ వారు భవానీ భక్తులకు రోడ్డుపై ఎటు వంటి ఆటంకాలు లేకుండా క్లియర్ చేస్తారని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు డిఎస్పి డి శ్రావణ్ కుమార్,పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# నేడు మంత్రి పార్థసారధి పర్యటన వివరాలు



నూజివీడు రూరల్,మేజర్ న్యూస్: మండలంలోని ఓగిరాల తండ గ్రామంలో ఉదయం 8 గంటలకు సీసీ రోడ్డు శంకు స్థాపన కార్యక్రమంలో పాల్గొ నడం జరుగుతుంది. వెంకటా యపాలెం గ్రామంలో ఉదయం 8:30 ని.లకు సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది. ఆగిరి పల్లి గ్రామంలో డాక్టర్ సూరి భగవంతం విగ్రహ ఆవిష్కరణ సభ కార్యక్రమంలో ఉదయం 10 గంటలకు పాల్గొనడం జరుగుతుంది. మిట్టగూడెం గ్రామంలో మధ్యాహ్నం 12 గంటలకు సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది. పడమర దిగవల్లి గ్రామంలో మధ్యాహ్నం 12:30 ని.లకు సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది. పోతిరెడ్డిపల్లి గ్రామంలో సాయంత్రం 4 గంటలకు సిసి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం అనంతరం ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది.

# పేద విద్యార్థినికి వెంకట రామ రాజు వితరణ



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: జంగారెడ్డిగూడెంలో మరో సారి మానవత్వం చాటుకున్న సామాజిక వేత్త నాటకశాల వెంకట రామ రాజు. ఇంటర్మీడియేట్ చదువుతున్న పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేశారు. చదువు నిమిత్తం విద్యార్థినికి రూ.1.40 లక్షలు అందించిన నాటకశాల వెంకట రామరాజు రామరాజు సేవలను సోషల్ క్లబ్ సభ్యులు,జనసేన నాయకులు కొనియాడారు.

# నేడు ఏలూరులో ట్రాఫిక్ మళ్లింపు



ఏలూరు,మేజర్ న్యూస్: వైన్ షాపులకు 14వ తేదీ సోమవారం జరిగే లాటరీని ఏలూరు రామ కృష్ణాపురంలో ఉన్న చలసాని గార్డెన్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేయడమైనది. వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలాగా అధికారులు ట్రాఫిక్ మళ్లింపును 14వ తేది నుండి ప్రోగ్రాం ముగిసే అంత వరకు ఈ క్రింది విధముగా మళ్లించడం జరిగినది. ప్రజలు గమనించి పోలీసు వారికి సహకరించవలసినదిగా డిఎస్పి డి శ్రావణ్ కుమార్ తెలియజేశారు. అధికారులకు చలసాని గార్డెన్ అవుట్ సైడ్ను పార్కింగ్ ప్లేస్ ను,ఉషా బాల ఖాళీ స్థలం, క్రాంతి ఫంక్షన్ హాల్,గ్రాండ్ కృష్ణా ఫంక్షన్ హాల్ వాహనాలను నిలుపుదల చేయాలని తెలిపారు.

- రహదారి మళ్లింపులు ఈ క్రింద విధముగా ఉన్నాయి

విజయవాడ వైపు నుంచి వచ్చే వాహనాలు సిఆర్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ వద్దగల వట్లూరు ఫ్లైఓవర్ నుండి సత్రంపాడు పెద్ద బస్టాండ్ మీదుగా ఏలూరు టౌన్లో చేరుకొనవచ్చును ఏలూరు టౌన్ నుంచి వచ్చే వాహనాలు పెదపాడు బ్రిడ్జి మీదుగా జుట్ మిల్ సెంటర్ నుండి ఫ్లై ఓవర్ మీదుగా ఫైర్ స్టేషన్ వైపు నకు,పడమర లాకులు వద్ద గల అండర్ బ్రిడ్జి ద్వారా పెద్ద బస్టాండ్ వైపు వాహనాలను మళ్లించినట్లు గ్రీన్ సిటీ నకు వెళ్లె వాహనాలు సత్రంపాడు రోడ్డులో గల నేరెళ్ల హోండా ప్రక్క సందులో నుండి మినీ బైపాస్ కు చేరేలాగా రహదారి ని మళ్లించినట్లుగా ఏలూరు డిఎస్పీ ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

### పండుగ వాతావరణంలో

# పల్లె - పంచాయతీ వారోత్సవాలు

**- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం,మేజర్‌న్యూస్:** ఈ నెల 14 నుండి 20 వరకు జిల్లాలో పండుగ వాతావరణంలో పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలను విజయ వంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈనెల 14 నుండి 20 వరకు జిల్లాలో గ్రామ స్థాయిలో నిర్వహించే పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలు సంబంధితశాఖల అధికారులు సమన్వయం చేసుకొని జిల్లాలో విజయ వంతంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో 423 పనుల ను రూ. 51.03కోట్ల వ్యయంతో చేపట్టనున్నట్లు తెలిపారు. వీటిలో 351 సిసి రోడ్లు రూ. 41.94 కోట్లు, 5 బీటీ రోడ్స్ రూ. 2.46కోట్లు, 67సీసీ డ్రైన్స్ రూ. 6.63 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి పంచాయతీ పరిధిలో ఈసంవత్సరములో చేసే అభివృద్ధి పనులకు సంబంధించి ఆ గ్రామంలో బోర్డు ఏర్పాటు చేయాలని సంబందించిన అధికారులను ఆదేశించారు. గ్రామీణనీటి సరఫరా,పంచాయతీ రాజ్ శాఖల ద్వారా గ్రామస్థాయిలో వందకు వంద శాతం పనులు పూర్తిచేయాలని సంబంధితశాఖల అధికారుల ను ఆదేశించారు. పంచాయతి సెక్రటరీలు ఉపాధి హామీ పథకం ద్వారా చేప్పట్టే పనులను పూర్తిచేయాలని, పంచాయతీ సెక్రటరీలు ముందుగానే గ్రామ స్థాయిలో నిర్వహించే పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాల నిర్వహణకు సంబంధించి టామ్ టామ్ వేయించాలన్నారు. భూమి పూజ చేసే వాటికి సంబంధించి పంచాయతీల్లో ప్రచారం చేయాలని, పంచాయతీ పరిధిలో చేసే అభివృద్ధి కార్యక్రమాలు, భూమి పూజ వంటి కార్యక్రమాల పూర్తి వివరాలను ప్రజా ప్రతినిధులకు ముందుగానే తెలియజేయాలని పంచాయతీ సెక్రెటరీలకు సూచించారు. పంచాయతీరాజ్, నీటి సరఫరా శాఖల ద్వారా పంచాయతీ పరిదిలో మంజూరు చేసిన పనులను గ్రామలలో గ్రౌండింగ్ కు సంబంధించి పంచాయతి సెక్రటరీలు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.

### తల్లి మరణాన్ని తట్టుకోలేక

# ఆగిన కుమారుని గుండె

**- కూచింపూడిలో విషాదం**



**పెదవేగి,మేజర్‌న్యూస్:** వృద్ధాప్యంతో మృతిచెందిన తల్లికి ఖర్మకాండలు నిర్వహించినకుమారుడురోజు గడవక ముందే గుండె ఆగి మరణించాడు. ఒకరోజు వ్యవధిలో తల్లీ కుమారులు మృతిచెందడంతో ఆగ్రామంలో విషాధం నెలకొంది. వివరాల్లోకి వెళ్తే.. పెదవేగి మండలం కూచింపూడికి చెందిన ఏనుగు గంగమ్మ (80) శుక్రవారం ఉదయం మృతి చెందింది. ఆమె కుమారుడు వెంకటేశ్వరరావు తల్లికి తలకొరివి పెట్టి, అంత్య క్రియలు నిర్వహించాడు. సాయంత్రం ఇంటికి వచ్చినప్పటి నుంచి ఎవ్వరితోనూ మాట్లాడకుండా మౌనంగా రోదిస్తూ ఉన్నాడు .ఆ రాత్రి నిద్రించిన వెంకటేశ్వరరావు శనివారం ఉదయంగుండెపోటుకు గురై మృతిచెందాడు. దీంతో గ్రామంలో విషాదం నెలకొంది. రోజు వ్యవధిలో తల్లీ, ఆమెతోపాటు కుమారుడుమృతి చెందడంతో బందువులు విషాదంలో మునిగారు చిన్నతనం నుంచి తల్లి గంగమ్మ అంటేఎనలేని ప్రేమను పెంచుకున్న కుమారుడు వెంకటేశ్వర రావు(50) తల్లి మృతిని జీర్ణించుకోలేక గుండెపోటుకు గురై మృతిచెందాడని గ్రామస్తులు తెలిపారు. వెంకటేశ్వర రావు నాలుగేళ్ళ వయస్సులోనే తండ్రిని కోల్పోగా, అప్పటినుంచి తల్లి, కుమారుడు ఒకరికొకరుగా జీవించారని, వెంకటే శ్వరరావుకు పెళ్ళైఇద్దరుపిల్లలకు తండ్రి అయినా..తల్లితో తనఅనుబందాన్ని వీడలేదని, ఇప్పటికీ తల్లిమాటే వేదంగా ఉండేవాడని' గ్రామస్తులు తెలిపారు. అలాంటి తల్లి వృద్ధాప్యంతో మృతిచెందినా ఆ నిజాన్ని తట్టుకోలేక రాత్రంతా ముభావంగానే ఉండి, తెల్లారే సరికి తల్లి దగ్గరకే వెళ్ళాడని గ్రామస్తులు విచారం వ్యక్తంచేస్తున్నారు.

## ఐసీయం చర్చి కృష్ణా - గోదావరి డయాసిస్ నూతన కార్యవర్గం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఇండియా క్రిస్టియన్ మిషన్ చర్చ్( ఐసిఎం) - కృష్ణా, గోదావరి డయోసిస్‌కు జరిగిన 5వ సార్వత్రిక ఎన్నికలు ముగిసాయి. అక్టోబర్ 1వ తేదీన వెలువడిన ఎన్నికల నోటిఫికేషన్ అనుసరించి గ్రామ,ప్యారిష్‌స్థాయి ఎన్నికలు ముగియగా అక్టోబర్ 6వ తేదీన సమావేశమైన సెంట్రల్ కమిటీలో ట్రస్ట్ బోర్డు సభ్యులు ఎన్నిక య్యారు. 12వ తేదీన జరిగిన మొదటి ట్రస్ట్ బోర్డు సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నికయ్యింది. బిషప్ జాన్ ఎస్డీ రాజు ఎక్స్ అఫీషియో అధ్యక్షులు కాగా క్రింది సభ్యులు ఎన్నికయ్యారు. డాక్టర్ ఎన్. జాన్ లియో - ఉపాధ్యక్షులు, అడ్వొకేట్ ఎన్. వై.వీ. ప్రసాద్, డయోసిసన్ కార్యదర్శి,రెవ. డా. టి. ఏసురత్నం,ట్రెజరర్ రెవ. దేవదాసు యోబు,రెవ. తెనాలి కుటుంబరావు, బ్రదర్ చోరగుడి జాకబ్ రాజు,బెర్క్మిబిక్ డెస్మండ్,రుద్రాక్షి డేవిడ్, తాడేపల్లి సుబ్బ రాజు ఎన్నికయ్యారు. ఈ కార్యవర్గం పదవీ కాలం నాలుగు సంవత్సరాలు (2024 - 24). కృష్ణా గోదావరి జిల్లాలలోని ఐసీయం సంఘాలు, పాఠశాలలు తదితరములన్నీ వీరి పరిపాలనలో కొనసాగుతాయని బిషప్ జాన్ ఎస్ డి రాజు తెలిపారు.

### 15న ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ

**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాను సారము జిల్లాలోని అధికారులు నూతన మద్యం పాలసీకి అనుగుణంగా మద్యం దుకాణములు వేలం విధులు నిర్వర్తించుచున్నం దున 15వ తేది మంగళ వారం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్ర మము నిర్వహిస్తున్నట్లు డిఆర్ఓ డి. పుష్పమణి ఒక ప్రకటనలో తెలిపారు. 14వ తేదీకి బదులుగా 15వ తేది మంగళ వారం ఉ.గం. 10 ని.ల నుండి నిర్వహిం చబడునని వివరించారు.



### పారదర్శకంగా ఉచిత ఇసుక విధానం

# అమలు

## జిల్లా కలెక్టర్

**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లా ఉచితఇసుక విధానాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర గనుల శాఖ కమీషనర్, డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ కు తెలిపారు. రాష్ట్రంలో నదీ తీరప్రాంతాలు,తదితర ప్రదేశాలలో ఇసుక తవ్వకాల టెండర్స్ ప్రక్రియ, జిల్లా ఇసుక కమిటీలలో ఆమోదించుట,సిసి కెమెరాల ఏర్పాటు,తదితర అంశాలపై గనులశాఖ కమీషనర్ రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా గనుల శాఖ కమీషనర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదన్నారు.

ఈనెల 16వ తేదీ నుండి రాష్ట్రంలోని నదీ తీరప్రాంతాలు, తదితర ప్రదేశాలలో ప్రారంభం కానున్న ఇసుక తవ్వకాలు విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు.

ఇందుకు సంబంధించి టెండర్ల ప్రక్రియ, జిల్లాఇసుకకమిటీలో ఆమోదం పనులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఇసుక తవ్వక ప్రదేశాలలో సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షించాలన్నారు. ఇసుకఎక్కడా అక్రమంగాతరల కుండా పటిష్టమైనచర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉచితఇసుక విధానాన్ని పార దర్శకంగా అమలుచేస్తున్నామని, ఆన్లైన్‌ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి జిపిఎస్ కలిగిన వాహనాల ద్వారా అందిస్తున్నామన్నారు.

ఇసుక అక్రమ రవాణాకు ఆస్కారం లేకుండా పటిష్టమైన నిఘా పెట్టామని,ఇసుకస్టాక్‌పాయింట్లవద్ద సిసికెమెరాలు ఏర్పాటు చేశామని, సిబ్బందిని కూడా నియమించా మన్నారు. గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ బి. రవికాంత్,ప్రభృతులు పాల్గొన్నారు

# దశల వారీగా మెడికల్ కాలేజీ హాస్టల్ నిర్మాణం





**- పనులు పరిశీలించిన ఎమ్మెల్యే బడేటి చంటి**

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు ప్రభుత్వ వైద్యకళాశాల హాస్టల్ నిర్మాణాన్ని సకల సదుపాయాలతో దశలవారీగా పూర్తిచేసి ఉమ్మడి జిల్లాకే గర్వకారణంగా నిలుపుతామని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా అవసరమైన స్థల సేకరణపై కూడా ప్రత్యేక దృష్టిసారిస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజల దశాబ్దాల కలవైద్య కళాశాల ప్రారంభమైనప్పటికీ హాస్టల్ నిర్మాణాలు మాత్రం ఇంకా కొనసాగుతున్నాయి. ఏలూరులోని సర్వజన ఆసుపత్రి ప్రారంణంలో చేపట్టిన ఈ నిర్మాణాల్లో కొన్నిమాత్రం తుదిదశకు చేరుకున్నాయి. మొదటి, ద్వితీయ సంవత్సరాల మెడికల్ విద్యార్థులకు వీటిని కేటాయించేందుకు చర్యలు కూడా చేపట్టారు. ఇప్పటికే పూర్తైన హాస్టల్స్ రూముల్లో ముగ్గురు చొప్పున 120 మంది పురుషులకు,180 మంది మహిళలకు బెడ్స్‌ను కేటాయించనున్నారు. ఈసందర్భంగా ఆదివారం హాస్టల్ భవంతులను ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పరిశీలించారు. తొలుత హాస్టల్ ఆవరణలో ఎమ్మెల్యే చంటి మొక్కలు నాటారు. ఇందుకు అవసరమైన ఎకరంన్నర స్థల కేటాయింపు విషయంలో జిల్లా కలెక్టర్‌తో పాటూ,వైద్య,ఆరోగ్య శాఖామంత్రికి కూడా ప్రతిపాదనలు పంపుతామని స్పష్టం చేశారు. మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ శశిధర్ మాట్లాడుతూ అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే బడేటి చంటికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్వజన ఆసుపత్రి డిప్యూటి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మల్లిఖార్జునరావు, ఈఈ రాజబాబు, మేగా కనస్ట్రక్షన్స్ ప్రతినిధులు, టిడిపి నాయకులు చల్లా వెంకట సత్యవరప్రసాదరావు, బెల్లపుకొండ కిషోర్, ఆర్నేపల్లి తిరుపతి, అమరావతి అశోక్ తదితరులు పాల్గొన్నారు.